31-35 కింది అపరిచిత గద్యాన్ని చదివి 31 నుండి 35 వరకు ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి.

ఈ గ్రంథము పేరు ఆముక్త మాల్యద. ఆముక్త మాల్యద ఏమిటి?

అనగా నర్థమేమి? మను చరిత్రమో, వసుచరిత్రమో అనగా తెలియుచున్నది. పాండురంగ మాహాత్మ్యము కొంత తెలియుచున్నది. ఇది ఏమియు తెలియుట లేదు. ఇది గొప్ప పుస్తకమని చెప్పుచున్నారు. దీని కర్థమేమని తెలిసికోగా 'ఆముక్త'-అలంకరించుకోబడిన, 'మాల్య' - పూలదండను, 'ద'-ఇచ్చునది. అనగా ఒక భక్తురాలు పూలదండ గ్రుచ్చి, మొదట తాను అలంకరించుకొని, తరువాత భగవంతుని మెడలో వేసెడిదట! ఈ పుస్తకములో 'కథానాయిక' ఆమె. ఇది ఆవిడయొక్కకథ.

మాల్యద-సరే! ఆముక్త ఏమిటి? ముక్త-అనగా వదలి పెట్టబడిన. దాని వెనుక 'ఆ' చేర్చునప్పటికి అలంకరించుకోబడిన అని యర్థము వచ్చుచున్నది. వదలి పెట్టబడిన, అలంకరించుకోబడిన - ఈరెంటికెంత అర్థభేదమున్నది? ఈ 'ఆ' అన్నదానిని ఉపసర్గ యందురు. సంస్కృతములో ధాతురూపములకు ఈ ఉపసర్గలు చేర్చినచో కొన్నిచోట్ల అర్థములు భేదించును. అనగా వేరే యర్థములు వచ్చును. ఆ-హారము : వి-హారము : సం-హారము. ఈ ఆ : వి : సం - వీటికి ఉపసర్గలని పేరు. ఈ మూడు మాటలకును దేనియర్థము దానిదే! ఇప్పుడు 'ఆముక్త' శబ్దము చూడుడు.

ఇప్పుడీ పేరెంతో బాగున్నదే! ఆముక్త మాల్యదయా! ఆమె యెవరు? పేరు బాగుగనే యున్నది. ఇందాకటి కంటె నిప్పుడు రమ్యముగా నున్నది. మరి భగవంతునకు మనమనుభవించిన వస్తువు నైవేద్యము చేయకూడదు కదా! ఆవిడయెవరో? అట్లు చేసినదా! ఇది తప్పు ఆమెను గురించి యింత గ్రంథమేమిటి?

భక్తి ప్రధానమైనచో, అది యొక యమాయికమైన భక్తి యైనచో భగవంతునకది చాల యిష్టము. శబరి యెంగిలి పండ్లు స్వామి చవి చూడలేదా? ఓహో! అటువంటి దన్న మాట!

అయినచో నామెకు వేరే పేరులేదా? ఎందుకు లేదు! వారిది ద్రావిడ దేశము. అరవపేరు. ఆమెపేరు సూడి కుడుత్తై. సూడి కుడుత్తమ్మ అనవచ్చు. సంస్కృతపు పేరింకొకటి యున్నది. ఆమెను గోదాదేవి యందురు. ఆమె తండ్రి పేరు 'విష్ణుచిత్తుడు'. ఆమె యింకొక పేరు ఆండాళ్. అరవములో ఆండాళ్ అనగా లక్ష్మీదేవి యని యర్థము. ఇక్కడ నున్నది రహస్యము. ఆమె లక్ష్మీదేవి యవతారమట.

31. రచయిత ఏమియు తెలియుట లేదు అన్నది
(1) మను చరిత్ర
(2) వసు చరిత్ర
(3) పాండురంగ మాహాత్మ్యము
(4) ఆముక్త మాల్యద

32. ఆముక్త అంటె
(1) విడిచి పెట్టబడినది
(2) వదలినది
(3) అలంకరించుకోబడిన
(4) ధరించిన

33. ఆముక్త అన్న మాటలో 'ఆ' అనేది
(1) ప్రత్యయం (2) ఉపసర్గ
(3) ప్రాతిపదిక (4) పదం

34. భగవంతునికి ఇష్టమైనది
(1) జ్ఞానముతో కూడిన భక్తి
(2) కర్మ ప్రధానమైన భక్తి
(3) అమాయికమైన భక్తి
(4) అప్రధానమైన భక్తి

35. 'ఆముక్త మాల్యద'కు సంస్కృతపు పేరు
(1) గోదాదేవి (2) సూడికుడుత్తై
(3) ఆండాళ్ (4) సూడికుడుత్తమ్మ

36 నుండి 40 వరకు ప్రశ్నలకు కింది పద్యాన్ని చదివి సరైన సమాధానాలు గుర్తించండి.

నెట్టన యిట్టియల్క మది నిల్పితి రక్కెస తాల్మిఁ జిచ్చోడిం
గట్టినయట్లు పెద్దయును గాలము దీనికి నాఱు బెన్నడుం
బుట్టదు దుష్టనిగ్రహము వ్రూని జగంబులు గాచునట్టిఁతోఁ
బుట్టువు తీవ్ర తేజమునఁ బొల్చిన భర్తలు గల్గ నచ్యుతా!

36. పద్య తాత్పర్యాన్ని బట్టి ఈ మాటలు పల్కిన వారు

(1) సుభద్ర

(2) ద్రౌపది

(3) సత్యభామ

(4) రుక్మిణి

37. ఈ పద్యంలో సంబోధింప బడిన వ్యక్తి

(1) అర్జునుడు

(2) ధర్మరాజు

(3) భీముడు

(4) శ్రీకృష్ణుడు

38. ఈ పద్యంలో 'తాల్మి' అన్న మాటకు అర్థం

(1) సహనం

(2) సమయం

(3) సంతసం

(4) సంపద

39. ఈ పద్యంలోని ఛందస్సు

(1) చంపకమాల

(2) శార్దూలం

(3) మత్తేభం

(4) ఉత్పలమాల

40. ఈ పద్యంలోని అలంకారం

(1) ఉత్ప్రేక్ష

(2) ఉపమ

(3) రూపకం

(4) దృష్టాంతం

41. 'కడవంత గుమ్మడి కాయ కత్తి పీటకు లోకువే' అన్న వాక్యం

(1) సమస్య

(2) పొడుపు కథ

(3) నానుడి

(4) జాతీయం

42. సరియైన వర్ణక్రమం

(1) అధిష్టానం

(2) అదిష్టానం

(3) అధిస్థానం

(4) అధిష్ఠానం

43. 'కలాపం' అనేమాటకు నానార్థాలు

(1) సొమ్ము, లేఖిని

(2) కళ్లం, మరక

(3) నెమలిపురి, గుంపు

(4) అమ్ములపొది, లత్తుక

44. 'ధనుస్సు' అనే మాటకు పర్యాయపదాలు

(1) విరివి, కోదండం, శరాసనం

(2) చాపం, కార్ముకం, సింగిణి

(3) కార్ముకం, వల్లరి, ద్యుమ్నం

(4) విల్లు, స్వావతేయం, దండడి

45. 'భానూదయం' అన్న మాటలో సంధి

(1) సవర్ణదీర్ఘ సంధి

(2) ఉత్వ సంధి

(3) గుణసంధి

(4) యణాదేశ సంధి

46. పాదాలచే నడవనిది అన్న వ్యుత్పత్తి కలిగిన పదం

(1) పాదాంగదం

(2) పన్నగం

(3) పాదపం

(4) పాదజం

47. అవ్యయీ భావ సమాసానికి ఉదాహరణలు

(1) ఛాయావృక్షం, పూబోడి

(2) భూతబలి, వ్యాఘ్రభీతుడు

(3) ఆబాలము, యథాశక్తి

(4) కపోతవృద్ధం, సంసారసాగరం

48. 'నేను పండితుణ్ణి, నిర్ధనుణ్ణి' చెప్పుకున్నాడు ఉమావతి ఈ- వాక్యానికి పరోక్ష కథనరూపం

(1) నేను పండితుణ్ణి నిర్ధనుణ్ణి అని చెప్పుకున్నాడు ఉమావతి

(2) వాడు పండితుడే కాని నిర్ధనుడన్నాడు ఉమావతి

(3) నీవు పండితుడివి నిర్ధనుడివి అన్నాడు ఉమావతి

(4) తాను పండితుడని నిర్ధనుడని చెప్పుకున్నాడు ఉమావతి

49. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి రచించిన 'రాజరాజు', 'విషభుజంగము', 'వడ్లగింజలు' వరుసగా ఈప్రక్రియలకు చెందినవి

(1) నాటకం, నవల, కథ

(2) నాటకం, కథ, నవల

(3) నవల, నాటకం, కథ

(4) కథ, నవల, నాటకం

50. సాహితీ సమరాంగణ సార్వభౌముడిగా కీర్తికెక్కిన వాడు

(1) సర్వజ్ఞ సింగభూపాలుడు

(2) శ్రీకృష్ణ దేవరాయలు

(3) నన్నెచోడ కవిరాజు

(4) గోన బుద్ధ భూపతి

51. కొట్టు, అడుగు అన్న క్రియాధాతువులు

(1) ప్రేరణార్థకాలు

(2) అన్నంత ధాతువులు

(3) సకర్మకాలు

(4) అకర్మకాలు

52. 'సీత బడినుండి వస్తూ, పుస్తకాలు కొన్నది' అన్న వాక్యంలోని క్రియలు

(1) శత్రర్థక, భూతకాలిక క్రియలు

(2) చేదర్థక, వర్తమానకాలిక క్రియలు

(3) శత్రర్థక, భవిష్యత్కాలిక క్రియలు

(4) క్త్వార్థక, భూతకాలిక క్రియలు

53. దివంగతులగు, శివైక్యం చేందు అన్న మాటల్లో జరిగిన అర్థవిపరిణామం

(1) అర్థసంకోచం

(2) లోకనిరుక్తి

(3) లక్ష్యార్థసిద్ధి

(4) సభ్యోక్తి

54. 'అడుగులకు మడుగులొత్తడం' అన్న జాతీయానికి అర్థం

(1) కాళ్లు కడగడం

(2) తిరగబడడం

(3) మిక్కిలి గౌరవించడం

(4) అవమానించడం

55. వాచిక చర్యకు ముఖ్య ఆధారం

(1) అభిప్రాయావళి

(2) వైఖరీ నిక్షి

(3) వరివృచ్చు

(4) ప్రశ్నావళి

56. భాష ఉద్దేశాలు ఆరంభాంశాలైతే అంత్యఫలితాలు

(1) ప్రయోజనాలు

(2) పఠన పాఠనాలు

(3) అభ్యసనం

(4) అనువర్తనాలు

57. ఉపాధ్యాయుడు ఆదర్శపఠనం భావస్ఫోరకంగా, రసస్ఫోరకంగా, వాచికాభినయంతో బాటు తగినంత ఆంగికాభినయంతో నిర్వహిస్తే విద్యార్థులు పద్యం యొక్క

(1) పద్య సారాంశాన్ని గ్రహిస్తారు

(2) పద్య కేంద్రభావాన్ని గ్రహిస్తారు

(3) అన్వయ క్రమాన్ని గుర్తిస్తారు

(4) పదాల అర్థాలను తెలుసుకుంటారు

58. విద్యార్థులలో భాషాభిమానం, సాహిత్యాభిలాషను పెంపొందించడానికి తోడ్పడేవి

(1) పాఠశాల పరిసరాలు

(2) వినోద యాత్రలు

(3) భాషా విహారయాత్రలు

(4) విజ్ఞాన యాత్రలు

59. పరీక్షలలో వ్యాస, లఘు, లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలు ఎక్కువగా అడగాలన్న భావనకు కారణం

(1) ఏదో ఒక విధమైన ప్రశ్నలుండాలని

(2) పరీక్షలు తప్పనిసరియైనందున

(3) విద్యార్థిని పరీక్షించడానికి

(4) ప్రస్తుత పరీక్షలలో ఉన్న దోషాలను నివారించడానికి

60. ధ్వనికి భావానికి అనురూపమైన సంబంధ ముంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని ప్రతిపదార్థల ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనాలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయని చేప్పే భాషోత్పత్తివాదం

(1) ప్రకంపనా వాదం

(2) ధాతుజన్య వాదం

(3) డింగ్‌డాంగ్ వాదం

(4) సాంకేతిక వాదం